క్లుప్తంగా

రాష్ట్రస్థాయి పోటీలకు ఈదుపురం విద్యార్థులు



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఇచ్ఛాపురం రూరల్: బాపట్ల జిల్లా చీరాల వీఆర్ఎస్ కాలేజీ గ్రౌండ్‌లో ఈనెల తొమ్మిది నుంచి 11వ తేదీ వరకు జరగనున్న రాష్ట్రస్థాయి సౌత్‌జోన్ అథ్లెటిక్స్ పోటీలకు డొంకూరు ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ విషయాన్ని హెచ్‌ఎం .జి.హేమకుమారి మంగళవారం తెలిపారు. బి.భరత్‌చంద్ర(అండర్ 16 షాట్‌పుట్), పి.హారిక (అండర్ 16 గర్ల్స్ హైజంప్), బి.గణేష్ (అండర్ 16 హైజంప్), ఎస్.మాధవి (అండర్ 16 పెంటథలోస్), ఎస్.రాంచరణ్ (అండర్ 16 పెంటథలోస్ కంబైన్డ్‌వెంట్స్) జిల్లా తరఫున పోటీలో పాల్గొంటారన్నారు. ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు విద్యార్థులను, కోచ్ వజీర్ అహ్మద్‌లను అభినందించారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి



టెక్కలిలో ఆర్డీవో కృష్ణమూర్తికి వినతిపత్రం అందజేస్తున్న జర్నలిస్టులు

టెక్కలి/పలాస/సోంపేట/ఇచ్ఛాపురం టౌన్: జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో అధికారులకు విజ్ఞప్తి చేశారు. కొత్త అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని, అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రాలు అందజేశారు. టెక్కలిలో ఆర్డీవో ఎం.కృష్ణమూర్తికి, పలాసలో ఆర్డీవో కార్యాలయ సిబ్బందికి, సోంపేటలో తహసీల్దార్ బి.అప్పలస్వామికి, ఇచ్ఛాపురంలో తహసీల్దార్ వెంకటరావుకు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

90 లీటర్ల సారా స్వాధీనం



స్వాధీనం చేసుకున్న సారాతో ఉన్న బస్తాలు, స్కూటీతో ఎక్సైజ్ సిబ్బంది

మందస: కొండలోగాం గ్రామ సమీపంలో ఎక్సైజ్ సిబ్బంది మంగళవారం దాడులు చేపట్టారు. ఈ దాడుల్లో 90 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. సారాతో సంబంధం ఉన్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. అలాగే ఓ స్కూటీని స్వాధీనం చేసున్నారు. దాడులో సోంపేట ఎక్సైంజ్ సీఐ జి.వి.రమణ, ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ శ్రీనివాస్, ఎక్సైజ్ ఎస్సై సుజాత, సిబ్బంది పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న సీఐ బి.మంగరాజు

సోంపేట: చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని సీఐ బి.మంగరాజు అన్నారు. సోంపేటలోని కొంచాడ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. విద్యార్థులకు శక్తి యాప్ ఉపయోగాలు, మత్తువలన కలుగు అనర్థాలు వివరించారు. సైబర్ నేరాల పై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎస్సై వి.లోవరాజు, పోలీసు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పరామర్శ

కంచిలి: మండల పరిషత్ కో–ఆప్షన్ సభ్యుడు అనాధి దొళాయి ఇటీవల మృతిచెందారు. ఆ కుటుంబాన్ని ఎమ్మెల్సీ నర్తు రామారావు మంగళవారం పరామర్శించారు. అనాధి దొళాయి చిత్రపటానికి నివాళులర్పించారు. ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు దుర్గాసి ధర్మారావు, గంగా సాహు, మునకాల వీరాస్వామి ఉన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, ఉపనయన, పదవీ విరమణ శుభాకాంక్షలు

వ్యాపార, ఉద్యోగ, విద్యారంగ ప్రకటనలు

శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

టెక్కలి 7093164422 | పలాస/ఇచ్ఛాపురం 9010178979

Office mail : sklmadvt@gmail.com

సచివాలయాలు నిర్వీర్యం!

- కానరాని సిబ్బంది
- అందని సేవలు



ఇన్‌చార్జి పాలనలో నడుస్తున్న కవిటి గ్రామ సచివాలయం

కవిటి: గ్రామస్థాయిలోనే ప్రజలకు ప్రభుత్వ సేవలను చేరువ చేయాలనే లక్ష్యంతో గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకుంది. ఎలాంటి సేవలు కావాలన్నా గ్రామ, వార్డు సచివాలయాలను సంప్రదిస్తే ఇట్టే లభ్యమయ్యేవి. అంతటి ప్రాధాన్యం ఉన్న సచివాలయ వ్యవస్థను కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చిన తరువాత నిర్వీర్యం చేసే దిశగా అడుగులు వేస్తోందని ప్రజల్లో విమర్శిస్తున్నారు. ఇటీవల చేపట్టిన సచివాలయ ఉద్యోగుల బదిలీ ప్రక్రియ అస్తవ్యస్తంగా జరగడంతో తగినంతమంది సిబ్బంది లేక ప్రజలకు సేవలు అందని పరిస్థితి నెలకుంది. ఇచ్ఛాపురం నియోజకవర్గంలో ఈ పరిస్థితి దారుణంగా ఉంది. గత ప్రభుత్వ హయాంలో ఇచ్ఛాపురం మున్సిపాలిటీలో 10 వార్డు సచివాలయాలు, కవిటి మండలంలో 22, కంచిలి మండలంలో 22, సోంపేటలో 24, ఇచ్ఛాపురం మండలంలో 16 గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేశారు. వీటిని కూడా జనాభా ప్రాతిపదికన ఏర్పాటు చేయడంతోపాటు తగినంతమంది ఉద్యోగులను నియమించడంతో ప్రజలు మెరుగైన సేవలు అందేవి. వీటిలో పంచాయతీ కార్యదర్శి, వీఆర్వో, డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెంట్, మహిళా పోలీస్, ఇంజినీరింగ్ అసిస్టెంట్, ఏఎన్‌ఎం, అగ్రికల్చర్/హార్టికల్చర్ అసిస్టెంట్, సర్వేయర్, ఫిషరీస్/వెటర్నరీ అసిస్టెంట్, ఎనర్జీ అసిస్టెంట్ పోస్టులను కేటాయించడంతో సిబ్బంది లోటు కనిపించేదికాదు. అయితే ఇటీవల జరిగిన బదిలీల్లో ఇచ్ఛాపురం నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి పెద్ద సంఖ్యలో సచివాలయ సిబ్బంది బదిలీ కావడంతో పాలనాపరమైన అడ్డంకులు ఏర్పడ్డాయి. దీంతో మండలస్థాయి అధికారులకు తలనొప్పి వ్యవహారంగా మారింది. ఏ ఉన్నతమైన ఆశయంతో ప్రజలకు గ్రామస్థాయిలో సచివాలయ వ్యవస్థ ద్వారా మెరుగైన సేవలందించాలని కోరుకున్నారో కూటమి సర్కార్ హయాంలో అది కరువైంది. గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతీ సచివాలయంలో 11 పోస్టులను కేటాయిస్తే కూటమి ప్రభుత్వం దీన్ని రేషనలైజేషన్ పేరిట ఈ సంఖ్యను భారీగా కుదించింది. గతంలో ఉన్న సంఖ్య తగ్గించి ఉన్న సిబ్బందికి అదనపు విధులు అప్పగించారు. దీంతో ప్రజల నుంచి వస్తున్న అర్జీల పరిష్కారంలో తీవ్రమైన ప్రతిష్టంభన తలెత్తుతుంది. నాలుగు మండలాల్లో రేషనలైజేషన్ ప్రక్రియ హేతుబద్ధంగా లేనికారణంగా రెండు శాఖల పనులు ఒకే ఉద్యోగి చేయాల్సి వస్తుండడంతో అవస్థలు పడుతున్నారు. ప్రతీ మండలంలో సుమారు 25 నుంచి 35 మంది సిబ్బంది రేషనలైజేషన్ పుణ్యమాని ప్రభుత్వం కోతవిధించింది. ఫలితంగా సచివాలయాల్లో సిబ్బందిలేక వెలవెలబోతున్నాయి. ప్రజలకు సేవలు సక్రమంగా అందని పరిస్థితి ఉత్పన్నమైంది. చాలా సచివాలయాలకు ఇన్‌చార్జిలే దిక్కవుతున్నారు.

సిబ్బందిని నియమించాలి



ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలనే లక్ష్యంతో మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థ ప్రారంభించారు. దానికి ప్రతీ సచివాలయానికి 11 మంది సిబ్బందిని నియమించారు. ఇటీవల జరిగిన బదిలీల్లో కవిటి మండలం నుంచి భారీగా ఉద్యోగులు దరఖాస్తు చేసుకొని వెళ్లిపోయారు. దీంతో ఏర్పడిన ఖాళీల కారణంగా పాలనాపరమైన అడ్డంకులు ఏర్పడుతున్నాయి. ఈ పరిస్థితిని నివారించాల్సిన అవసరం ప్రభుత్వం,అధికారులపై ఉంది.

– ఎస్.పి.నారాయణస్వామి, సర్పంచ్, బెజ్జిపుట్టుగ, కవిటి మండలం

కొత్తవారు చేరలేదు

ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో పలువురు ఉద్యోగులు కవిటి మండలం నుంచి వేరే ప్రాంతాలకు వెళ్లారు. దీంతో ఖాళీలు ఏర్పడ్డాయి. దురదృష్టవశాత్తూ ఇక్కడ ఏర్పడిన ఖాళీలలో కొత్తవారు రాకపోవడం వల్ల ఖాళీలు మిగిలిపోయాయి. ఉన్న సిబ్బందితో విధులు సాధ్యమైనంత వరకు చేపడుతున్నాం.

– కె శ్రీనివాసరెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీవో, కవిటి

చంద్రబాబుకు గుణపాఠం చెప్పాలి



కంచిలి: కొక్కిలిపుట్టుగ గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, పార్టీ శ్రేణులు

ఎన్నికల హామీలను అమలు చేయకుండా మోసం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు తగిన గుణపాఠం చెప్పాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సూపర్ సిక్స్‌తోపాటు 143 హామీలను అమలు చేయడంలో కూటమి సర్కార్ చతికలపడిందన్నారు. 'బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ' కార్యక్రమాన్ని ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల పరిధిలోని పలు గ్రామాల్లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ మోసాలను తెలియజేసి క్యూఆర్ కోడ్ పత్రాలను పంపిణీ చేశారు. అలాగే గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసి సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని గుర్తు చేశారు.

–సాక్షి నెట్‌వర్క్



కవిటి: గొర్లెపాడులో చంద్రబాబు వైఫల్యాలను వివరిస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు, మండల పార్టీ కన్వీనర్ కడియాల ప్రకాష్ తదితరులు



ఇచ్ఛాపురం రూరల్: ఈదుపురంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ బోర పుష్ప, పార్టీ రాష్ట్ర బీసీసెల్ కార్యదర్శి నర్తు నరేంద్ర యాదవ్



పలాస: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ తొమ్మిదో వార్డులో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నాయకులు

ఎమ్మెల్యే శిరీషను అరెస్టు చేయాలి



స్టేషన్ రైటర్ ఈశ్వరరావుకు ఫిర్యాదు చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



మందస: ఎమ్మెల్యే శిరీషపై ఫిర్యాదు చేస్తున్న పార్టీ నాయకులు

- వైఎస్సార్‌సీపీ నేతల డిమాండ్

వజ్రపుకొత్తూరు: పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషపై చట్టపరమైన చర్యలు తీసుకొని తక్షణమే అరెస్టు చేయాలని వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు డిమాండ్ చేశారు. ఈ మేరకు వజ్రపుకొత్తూరు పోలీస్‌స్టేషన్‌లో రైటర్ ఈశ్వరరావుకు రాతపూర్వకంగా మంగళవారం ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే గౌతు శిరీష ఇటీవల కొన్ని సమావేశాల్లో మాట్లాడుతూ.. మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు వ్యక్తిత్వాన్ని కించపరిచేలా బురద జాతి అంటూ కులం పేరుతో దూషించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. బురద జాతి ఓట్లు వేస్తే గెలిచిన ఆమె సమాజంలో వివిధ కులాల మధ్య ఘర్షణ కలిగించే విధంగా ప్రవర్తించడం సభ్య సమాజానికి సిగ్గుచేటన్నారు. పశువు, సైకో అని అహంకారంతో మాట్లాడడం సరికాదన్నారు. దీనివల్ల వైఎస్సార్‌సీపీ కార్యకర్త మనోభావాలు దెబ్బతిన్నాయని, అశాంతికి గురవుతున్నామని, ఇదికాక గ్రామాల్లో వివిధ జాతులు, వర్గాల మధ్య తగాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు. కావునా ఎమ్మెల్యేపై సమగ్ర దర్యాప్తు చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకుని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో పార్టీ జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, జిల్లా కార్యదర్శి దువ్వాడ మధుకేశవరావు మండల పార్టీ అధ్యక్షుడు తిర్రి రాజారావు, నియోజకవర్గ గ్రీవెన్స్ విభాగం కన్వీనర్ ఇరోతు హేమంత్‌రాజు, మహిళా విభాగం అధ్యక్షురాలు జల్లు ఉషారాణి, సీనియర్ నాయకులు పుక్కళ్ల గురయ్య నాయుడు, నర్తు ప్రేమ్‌కుమార్, మండల ఉపాధ్యక్షుడు దున్న బాలరాజు, మండల కార్యదర్శి జి.విశ్వనాథం, వంక చిరంజీవి, సొదాల వెంకన్న, సర్పంచ్‌లు ఎ.గోవిందరావు, లండ రామలింగం, విద్యాసాగర్, ఎం.దేవ ఉన్నారు.

మందస: వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో పాటు మాజీమంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే గౌతు శిరీషపై చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక పోలీసు స్టేషన్‌లో పార్టీ శ్రేణులు ఫిర్యాదు చేశారు. అనంతరం మాట్లాడుతూ.. అక్రమ కేసులు, అరెస్టులకు భయపడే ప్రసక్తేలేదన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసిన వారిలో ఎంపీపీ డొక్కర దానయ్య, మండల పార్టీ అధ్యక్షులు దల్లి జానకీరావు, నాయకులు మడియా రామకృష్ణ, దుంపల వెంకటరావు, పూలరి పీతాంబరం, దున్న హరికృష్ణ, సిందిరి జగన్, శానపతి కిషోర్, గిన్ని తిరుపతి రెడ్డి, కంచి బెహరా, దువ్వ జగదీష్, జీవన్ ఉన్నారు.

రోడ్డు పనులకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్సీ రామారావు

కవిటి : మండలం గొర్లెపాడు పంచాయతీ సంత జంక్షన్‌లో సీసీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్సీ నర్తు రామారావు మంగళవారం శంకుస్థాపన చేశారు. పంచాయతీ 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి పనులు చేపడుతున్నట్లు సర్పంచ్ కరగాన వసంత తెలిపారు. స్థానిక నాయకుడు వసంత వల్లభరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు కె.ప్రకాష్, పి.శేఖర్, డి.ధర్మారావు పాల్గొన్నారు.

భలే గిరాఖీ'..



మార్కెట్‌లో రాఖీలు

ఇచ్ఛాపురం రూరల్: అన్నాచెల్లెలు, అక్కాతమ్ముళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ. రాఖీ పౌర్ణమి పర్వదినం సమీపిస్తుండడంతో మార్కెట్లో రాఖీల విక్రయాలు జోరందుకున్నాయి. మార్కెట్లో లభిస్తున్న వివిధ రాఖీలకు డిమాండ్ పెరిగింది. లైట్ వెయిట్, ఫ్యాన్సీస్టోన్స్, మెటల్ ప్రింటెడ్ రాఖీలు ఆకట్టుకుంటున్నాయి. వివిధ రకాల డిజైన్లను బట్టి రూ.10 నుంచి రూ.300 వరకు ధరలు పలుకుతున్నాయి.

గణితం పై మక్కువ పెంచుకోవాలి



గణితావధానం నిర్వహిస్తున్న తిరుపతిరావు

టెక్కలి: ప్రాథమిక స్థాయి నుంచి గణితం పై మక్కువ పెంచుకోవాలని గణితావధాని మద్దు తిరుపతిరావు సూచించారు. టెక్కలిలోని సమీకృత వసతి గృహంలో మంగళవారం 168వ గణితావధానం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో లబ్ధ ప్రతిష్టలు, వృశ్చికులుగా నిర్వహించిన అవధానం ప్రత్యేకంగా నిలిచింది. కార్యక్రమంలో వార్డెన్ జి.వి జయలక్ష్మి, జన జాగృతి వ్యవస్థాపకుడు టి.కృష్ణమూర్తి, కుమార్ నాయక్, రవికుమార్, తెలుగు భాషా భూషణం అవార్డు గ్రహీత ఎం.తాతయ్య పాల్గొన్నారు.

మహిళలు అప్రమత్తంగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న ఎస్సై ఈ శ్రీనివాస్

ఇచ్ఛాపురం రూరల్: ప్రయాణ సమయంలో మహిళలు అప్రమత్తంగా ఉండాలని ఇచ్ఛాపురం రూరల్ ఎస్సై ఇ.శ్రీనివాస్ అన్నారు. మంగళవారం జరడా జంక్షన్‌లో 'నారీశక్తి'పై ప్రయాణికులు, చిరు వ్యాపార మహిళలకు అవగాహన కల్పించారు. మహిళా భద్రత, ఆన్‌లైన్ మోసాలు, చైన్ స్నాచింగ్, మత్తు పదార్థాలు, మద్యం అమ్మకాలు, దొంగతనాలపై అవగాహన కల్పిస్తూ...తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.

విద్యుత్ చార్జీలు తగ్గించాలి



టెక్కలి: ఏఈ కార్యాలయం వద్ద నిరసన చేస్తున్న సీఐటీయూ నాయకులు



పలాస విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ప్రజాసంఘాల ధర్నా



కంచిలి సబ్‌స్టేషన్ ముందు ధర్నా చేస్తున్న దృశ్యం

టెక్కలి: వినియోగదారులు తట్టుకోలేని విధంగా ప్రభుత్వం విధించిన ట్రూఅప్, ఎఫ్‌పీపీసీఏ చార్జీలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక విద్యుత్ శాఖ ఏఈ కార్యాలయం ఎదురుగా నిరసన తెలియజేశారు. స్మార్ట్ మీటర్లను తొలగించాలని, అదనపు చార్జీలు నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఎన్.షణ్ముఖరావు, హెచ్.ఈశ్వరరావు, యు.లక్ష్మణరావు, జె.కుమార్, బి.వాసుదేవరావు, జి.సుబ్రహ్మణ్యం ఉన్నారు.

పలాస: స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. స్మార్ట్ మీటర్లు వద్దని, ట్రూఅప్ చార్జీలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎం నాయకులు ఎన్.గణపతి, తెప్పల అజయ్‌కుమార్, సీపీఐ నాయకుడు చాపర సుందర్‌లాల్, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు వంకల మాధవరావు, జుత్తు వీరాస్వామి, గొరకల బాలకృష్ణ, కుత్తుం దుష్యంతు, మద్దిల రాజారావు, సీహెచ్ రవి పాల్గొన్నారు.

కంచిలి: కంచిలి విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద వామపక్షాలు, ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. స్మార్ట్ మీటర్ల బిగింపు, ట్రూ అప్ చార్జీలకు వ్యతిరేకంగా ధర్నాను నిర్వహించారు. గడచిన ప్రభుత్వంలో చేపట్టిన స్మార్ట్ మీటర్లు బిగింపు ప్రక్రియను టీడీపీ వ్యతిరేకించి, ఆ మీటర్లలో పెద్ద అవినీతి జరిగిందని హైకోర్టులో కేసువేసి, ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అదే స్మార్ట్ మీటర్లు, ట్రూ అప్ చార్జీలతో అదనపు భారం వేయడం దారుణమని వక్తలు పేర్కొన్నారు. ప్రజా సంఘాల నేతలు సాలిన నారాయణస్వామి, కప్ప గోపీనాథ్, రఘునాథ్, వజ్జల తారకేశ్వరరావు, సంగారు లక్ష్మీనారాయణ, మాధవరావు, మహిళలు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు రూరల్: స్మార్ట్ మీటర్లు, ట్రూ అఫ్ చార్జీలను రద్దు చేయాలని సీపీఎం నాయకులు బి.ఆనందరావు, సీఐటీయూ నాయకులు నెయ్యిల మోహన్‌రావు అన్నారు. విద్యుత్ విధానంపై ప్రభుత్వం అలవంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా వజ్రపుకొత్తూరు సబ్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేశారు. ప్రజా సంఘ నాయకులు తమ్మినాన భాస్కరరావు, ఎన్.చంద్రయ్య,బి.సుగుణ, ఎన్.మల్లేశ్వరరావు ఉన్నారు.

మందస: మందస విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట ప్రజా సంఘాలు నిసరన ధర్నా చేశారు. చార్జీల భారం తగ్గించాలని కోరుతూ సబ్ స్టేషన్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.మోహన్‌రావు, సీఐటీయూ మండల నాయకులు ఆర్.దిలీప్‌కుమార్, సవర గురునాథ్, వల్లభ రమేష్, చిన్నాబాబు పాల్గొన్నారు.

పకడ్బందీగా వైఎస్సార్‌సీపీ గ్రామస్థాయి కమిటీలు



-మాట్లాడుతున్న ఉదయ్‌కుమార్

వజ్రపుకొత్తూరు: వజ్రపుకొత్తూరు మండలంలో వైఎస్సార్‌సీపీ గ్రామ స్థాయి కమిటీలు పకడ్బందీగా ఏర్పాటు కావాలని.. ఇందులో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకూడదని పార్టీ జిల్లా కార్యదర్శి దువ్వాడ మధుకేశవరావు, జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్ అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు తిర్రి రాజారావు అధ్యక్షతన వజ్రపుకొత్తూరులోని పార్టీ కార్యాలయంలో మంగళవారం సమావేశమై గ్రామ కమిటీలు వేసేందుకు బృందాలను ఏర్పాటు చేశారు. ప్రతీ గ్రామంలోనూ అధ్యక్ష, కార్యదర్శులు బలంగా ఉండాలని అన్నారు. ఎలాంటి సమస్యనైనా ఎదుర్కొనేందుకు సిద్ధం కావాలని, పార్టీ బలోపేతంపై దృష్టి సారిస్తూనే కార్యకర్తలకు అండగా నిలవాలని నేతలకు వారు పిలుపు నిచ్చారు. ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుపై బురద జాతి అంటూ కులం పేరుతో దూషించడమే కాకుండా వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారని మండి పడ్డారు. జనసేన నేత పవన్ కళ్యాణ్ గతంలో పలాసలో పర్యటించిన సందర్భంలో వెంకన్న చౌదరిని ఉద్దేశించి అల్లుడు ట్యాక్స్ అంటూ విమర్శలు చేయలేదా అని గుర్తు చేశారు. ఇంతకంటే గౌతు కుటుంబం అక్రమాలు మేం చెప్పాలా అని ప్రశ్నించారు. పిచ్చి ప్రేలాపనలు పేలుతున్న దువ్వాడ హేమబాబు చౌదరి, టీడీపీ మాజీ పార్టీ అధ్యక్షుడు గోవింద పాపారావు,, మరికొంత మంది పగలు టీడీపీ అంటూ తిరుగుతూ.. రాత్రి వచ్చేసరికి వైఎస్సార్‌సీపీతో సంప్రదింపులు చేస్తారని అన్నారు. సమావేశంలో నియోజకవర్గ గ్రీవెన్స్ విభాగం కన్వీనర్ ఇరోతు హేమంత్‌రాజు, మహిళా విభాగం అధ్యక్షురాలు జల్లు ఉషారాణి, సీనియర్ నాయకులు పుక్కళ్ల గురయ్య నాయుడు, నర్తు ప్రేమ్‌కుమార్, మండల ఉపాధ్యక్షుడు దున్న బాలరాజు, మండల కార్యదర్శి జి.విశ్వనాథం, వంక చిరంజీవి, సొదాల వెంకన్న, సర్పంచ్‌లు ఎ.గోవిందరావు, లండ రామలింగం, విద్యాసాగర్, ఎం.దేవ ఉన్నారు.

మొక్కలు నాటివేత



మొక్కల సంరక్షణపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

వజ్రపుకొత్తూరు: సమస్త జీవకోటికి మొక్కలే జీవనాధారమని గ్రీన్ ఆర్మీ ఉపాధ్యక్షుడు, జువాజీ అధ్యాపకులు రుంకు జనార్దనరావు అన్నారు. మంగళవారం బెండి ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో బాదం, కదంబ, చెర్రీ, జామ తదితర మొక్కలను గ్రీన్ ఆర్మీ ఆధ్వర్యంలో నాటారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థి దశ నుంచే పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన కల్పించాలన్నారు. ప్రతి విద్యార్థి తన పుట్టిన రోజున ఓ మొక్క నాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలాస ఏపీఎస్జీవో అధ్యక్షుడు బోనెల గోపాల్, ప్రధానోపాధ్యాయులు బి.బాబూరావు, కామర్స్ లెక్చరర్ జగదీష్, ఉపాధ్యాయులు కేశవరావు, పాపారావు, లక్ష్మి, శ్రీకన్య, గ్రీన్ ఆర్మీ ప్రతినిధుల లక్ష్మీనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులు తప్పనిసరి

ఇచ్ఛాపురం రూరల్: ఖరీఫ్‌లో వరి నాట్లు వేసే సమయంలో యాజమాన్య పద్ధతులు పాటించాలని మండల వ్యవసాయాధికారి పి.పి.వి.వి.అజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం ఈదుపురం రైతు సేవా కేంద్రంలో రైతులతో నిర్వహించిన సమావేశంలో పలు సూచనలు చేశారు. నాట్లు సమదూరంలో వేయాలని, 2, 3 దుబ్బులకే పరిమితం కావాలని అన్నారు. ఎరువులు రసాయన పద్ధతిలో సరైన మోతాదులో వేసుకోవాలని, మట్టిలో పోషక లోపం ఉన్నప్పుడు జింక్ సల్ఫేట్ వాడాలని స్పష్టం చేశారు. విత్తనాలు నాటే ముందు శుద్ధి చేయడం, తేమ ఉండే సమయంలో నాట్లు వేయడం వంటి మెలకువలపై అవగాహన కల్పించారు.

